TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 32 | బుధవారం 24-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

### కేంద్రమంత్రికి ఎంపీ, ఎమ్మెల్యేల వినతి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 23:** పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డీకే అరుణ కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. మంత్రికి వినతిపత్రం ఇచ్చి సమస్యలను వివరించారు. పాలమూరు పట్టణంలో రైల్వే గేట్లు పడినప్పుడల్లా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు. పట్టణంలోని తిర్మల్‌దేవుని గుట్ట, బోయపల్లి, తిమ్మసానిపల్లి రైల్వే గేట్ల వద్ద ఓవర్ బ్రిడ్జీలు, సద్దలగుండు, దివిటిపల్లి వద్ద పాదచారుల కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలను వంద శాతం కేంద్ర నిధులతో ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ, ఎమ్మెల్యేలు తెలిపారు.

## బీఆర్ఎస్ పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు

**మందమర్రిటౌన్, సెప్టెంబరు 23:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర కా ర్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంక టస్వామి ధ్వజమెత్తారు. చేసిన అప్పులకు 5 వేల కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం చెల్లిస్తుందని, రాష్ట్రంలో ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సీఎం రేవం త్‌రెడ్డి అమలు చేస్తున్నార్నారు. మంగళవారం మందమ ర్రిలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఆయన మా ట్లాడారు. ప్రజా సంక్షేమాన్నివిస్మరించి కుటుంబ ప్ర యోజనాలకు పెద్దపీట వేశారని, కుంభకోణాలకు పా ల్పడిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని అర్హులైన వారికి పంపిణీ చేస్తున్నామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు, రేషన్ కా ర్డు ఇవ్వలేదని తెలిపారు. తన నియోజకవర్గంలో డబు ల్‌బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేశామని, నూతన రేషన్‌కా ర్డులను పెద్ద సంఖ్యలో పంపిణీ చే శామన్నారు. అంతే కాకుండా కాళేశ్వ రం ప్రాజెక్టు వేస్ట్ ప్రాజెక్టు అని తెలి పారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు చేపడితే జిల్లా సస్యశ్యామలం అ య్యేదని తెలిపారు. మాజీ ముఖ్య మంత్రి సొంత నిర్మాణాలతో కట్టిన కాళేశ్వరం కుప్పకూలిపోయిందన్నా రు. ఈ ప్రాజెక్టుతో సంబంధం లేకుం డా 80 శాతం పంటలు పండుతు న్నాయన్నారు. ఎన్నికల ముందు తా ము ఇచ్చిన హామీలను అమలు చే స్తున్నామని తెలిపారు.

# నా జన్మ ధన్యమైంది

## సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం నాకు దక్కింది

- ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం
- ప్రజా జీవితంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారీ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదాలు తీసుకుంటున్నా..
- మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలి
- కుంభమేళా స్థాయిలో జరిగే ఈ మహాజాతరకు కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులను విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**తొవ్వ ,ములుగు/వరంగల్ ,సెప్టెంబర్ 23:** ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ.. మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కుంభమేళా స్థాయిలో జరిగే ఈ మహాజాతరకు జాతీయ గుర్తింపునివ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులను విడుదల చేయాలని కోరారు. వచ్చే ఏడాది ప్రారంభంలో సమ్మక్క - సారలమ్మ జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై మేడారంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సభలో సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణ ప్రణాళిక నమూనాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం దక్కడంతో నా జన్మ ధన్యమైంది. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం. ప్రజా జీవితంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారీ సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదాలు తీసుకుంటున్నా. గతంలో పాలకులు ఆలయ అభివృద్ధిపై వివక్ష ప్రదర్శించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి సందర్భంలోనూ ఆనాటి పాలకులకు విజ్ఞప్తి చేస్తూ వచ్చాను. వారేదో దాన, ధర్మమిచ్చినట్టుగా తాత్కాలిక పనులతో సరిపెట్టారు. తాను ఇక్కడి నుంచే పాదయాత్ర బయలుదేరా. ఆదివాసీలే ఈ దేశానికి మూల వాసులు. దొరల పాలనను అంతం చేసి ప్రజా పాలనకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టాం. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రణాళిక అందించింది. బడుగు బలహీన వర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినప్పుడు సరిపోవని ఆదివాసీ, గిరిజన ప్రాంత వాసులు చెప్పినప్పుడు ఐటీడీఏ ప్రాంతాల్లో వారికి అదనంగా ఇండ్లు ఇచ్చాం. ప్రభుత్వం అమలు చేసే ఏ కార్యక్రమమైనా ఆదివాసీలకు ఇవ్వాల్సిన వాటా, కోటా ఇవ్వాల్సిందే. దశాబ్దాలుగా వారికి అన్యాయం జరిగింది. వాటన్నింటినీ సరిదిద్దాలని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. గద్దెలు, ప్రాంగణ అభివృద్ధి నిర్మాణం జీవితంలో వచ్చిన గొప్ప, అరుదైన అవకాశం. సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టడంతో జన్మ ధన్యమైంది. వాటి నిర్మాణంలో నిధుల సమస్య ఉండదు. ఆలయ ప్రాంగణ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం పూర్తి చేస్తుంది. ఆదివాసీ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇందులో వారిని భాగస్వాములను చేస్తున్నాం. సిమెంట్ కన్నా రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపడితే వేల ఏండ్లు ఉంటుంది. గొప్ప నగిశీలు, రాతి కట్టడాలతో రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని ప్రణాళికలు వేశాం. ఈ గొప్ప కార్యక్రమంలో మీరంతా భాగస్వాములు కావాలి. ఆదివాసీ సోదరుల కోరిక మేరకు ఈ ప్రణాళిక తీసుకొచ్చాం. వచ్చే జాతర నాటికి కార్యక్రమాలు పూర్తి కావాలంటే రాత్రింబవళ్లు ఇక్కడ పనులు జరగాలి. ఆలయ అభివృద్ధితో పాటు జంపన్న వాగు నిర్మాణం, రహదారుల నిర్మాణాలపైన కూడా సలహాలు, సూచనలు తీసుకుంటాం. రాబోయే వంద రోజులు ప్రతి వారం జిల్లా ఇంచార్జ్ మంత్రి గారు ఇక్కడికి వచ్చి పనులను పర్యవేక్షించాలి. నిష్టతో స్వామి అయ్యప్ప మాల వేసుకున్న తీరుగా సమ్మక్క సారలమ్మ మాల ధరించిన రీతిలో పనులను పర్యవేక్షించాలి. పనులు పూర్తయిన తర్వాత మళ్లీ ఇక్కడ పర్యటిస్తా. మేడారం జాతరను ఈసారి అత్యంత అద్భుతంగా చేసుకుందాం. ఈ ఆదివాసీ కుంభమేళాను జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతున్నాం. కుంభమేళాకు వేల కోట్ల నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం మేడారం జాతరకు కూడా నిధులను మంజూరు చేయాలి. అందరం కలిసి ఒక మంచి సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యే వరకు కష్టపడి పనిచేద్దాం.." అని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణలోని గిరిజన ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆదివాసీ ప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.







## ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపా: ట్రంప్



**న్యూయార్క్:** భారత్-పాక్ మధ్య యుద్ధం తానే ఆపానంటూ పదేపదే చెబుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనను భారత్ అనేక సార్లు ఖండించినా ఆయన తీరు మాత్రం మారడం లేదు. ప్రెస్‌మీట్ అయినా, సామాజిక మాధ్యమమైనా, వేదిక ఏదైనా అదే తీరు. మంగళవారం ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం లోనూ ఇవే వ్యాఖ్యలు చేశారు. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి ప్రకటించుకున్నారు. కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపానని చెప్పారు. 'ఇజ్రాయెల్-ఇరాన్, ఇండియా-పాకిస్థాన్, రువాండా-డిమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయ్‌లాండ్-కంబోడియా, అర్మేనియా-అజర్‌బైజాన్, ఈజిప్ట్-ఇథియోపియా, సెర్బియా-కొసావో యుద్ధాలను నేనే ఆపాను' అని ట్రంప్ 80వ యూఎన్‌జీఏ సెషన్‌లో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఏ ఒక్క అధ్యక్షుడు కానీ, నేత కానీ ఇంతకుముందు ఇంత పని చేయలేదు.. అని చెప్పుకున్నారు. ఈ యుద్ధాలకు ముగింపు లేదని కొందరు అన్నారు. కొన్ని యుద్ధాలు 31 ఏళ్లుగా సాగుతున్నాయి. ఒక యుద్ధం 36 ఏళ్లుగా సాగుతోంది. నేను 7 యుద్ధాలు ఆపాను. ఈ యుద్ధాల్లో లెక్కకు మించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఏ అధ్యక్షుడూ ఇంతలా చేసింది లేదు.. అని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధాలను ఆపడంలో ఐక్యరాజ్య సమితి ఘోరంగా విఫలమైందని కూడా ట్రంప్ విమర్శించారు. యుద్ధాలను పరిష్కరించేందుకు కనీసం సహకరించే ప్రయత్నం కూడా చేయలేదని తప్పుపట్టారు. ఉత్తుత్తి మాటలు యుద్ధాలను పరిష్కరించ లేవన్నారు.

## మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు షాక్..

### రూ.7.44కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ..!



**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌తో సంబంధం ఉన్న కంపెనీల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ చట్టం కింద జప్తు చేసింది. అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.7.44 కోట్లు ఉంటుందని అంచనా. సత్యేంద్ర జైన్, ఆయన సతీమణి పూనమ్ జైన్‌తో పలువురుపై ఢిల్లీలో ప్రభుత్వంలో ఉన్న సమయంలో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు దర్యాప్తును ప్రారంభించింది. డిసెంబర్ 3, 2018న సీబీఐ సత్యేంద్ర జైన్, పూనమ్ జైన్, ఇతరులపై చార్జిషీట్ దాఖలు మార్చి 31, 2022న సత్యేందర్ జైన్ యాజమాన్యంలోని, నియంత్రణలో ఉన్న కంపెనీలకు చెందిన రూ.4.81 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. ఆ తర్వాత జూలై 27, 2022న ప్రాసిక్యూషన్ ఫిర్యాదు దాఖలైంది. కోర్టు 29.07.2022న పీసీని పరిగణనలోకి తీసుకుంది. ఈడీ దర్యాప్తులో నవంబర్ 2016 నోట్ల రద్దు తర్వాత వెంటనే సత్యేంద్ర జైన్, అంకుష్ జైన్, వైభవ్ జైన్, 2016 ఆదాయ వెల్లడి పథకం కింద ముందస్తు పన్నుగా భోగల్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్‌లో రూ.7.44 కోట్ల నగదును డిపాజిట్ చేశారని తేలింది. 2011-2016 మధ్య అందుకున్న మొత్తం రూ.16.53 కోట్ల మొత్తాలు అకిన్చాన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రయాస్ ఇన్ఫోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మంగళయాతన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండో మెటల్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినవని వెల్లడైంది. ఆయా సంస్థలు సత్యేంద జైన్ యాజమాన్యం, నియంత్రణలో ఉన్నాయి. ఆదాయపు పన్ను శాఖ, ఢిల్లీ హైకోర్టు అంకుష్ జైన్, వైభవ్ జైన్‌లను సత్యేంద్ర కుమార్ జైన్ బినామీ హోల్డర్లుగా నిర్ధారించింది. ఈ సమాచారాన్ని ఈడీ, పీఎంఎల్‌ఏ, 2002 సెక్షన్ 66(2) కింద సీబీఐతో పంచుకుంది.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

- పల్లెల్లో గులాబీల జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను గడపగడపకూ వివరించాలన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను గడపగడపకూ వివరించాలని సూచన



**తొవ్వ ప్రతినిధి సెప్టెంబర్ 23:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడిరచాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో ప్రజలకు వివరించాలని సూచించారు.

# ఇక ఇంటింటా పొదుపు పండుగ

## - ఈసారి దసరాకు జీఎస్టీ సంస్కరణల జోష్..

- దేశ ప్రజలకు 2.5 లక్షల కోట్ల ప్రయోజనం
- జీఎస్టీ 2.0 దేశమంతా అమల్లోకి వచ్చిన నేపథ్యంలో..
- 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' పేరిట ప్రధాని బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ :** జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రతి ఇంటా పొదుపు పెరిగి, వ్యాపారాలకు ఊతం లభించనుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రతి రాష్ట్రం ప్రగతిలో పరుగులు పెడుతుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచి దేశమంతా అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' పేరిట దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. నవరాత్రుల తొలిరోజు బచత్ ఉత్సవ్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ లోని ఇటానగర్‌లోని ఇందిరాగాంధీ పార్కు ప్రాంతంలో తాను వ్యాపారులతో జరిపిన సంభాషణ ఫొటోలను 'ఎక్స్'లో ఆయన పంచుకున్నరు. "నవరాత్రులు మొదలయ్యాయి. ప్రతి కుటుంబానికీ ఈ సందర్భంగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. దసరా ఈసారి మీ ఇంటికి రెట్టింపు ఆనందాలను తీసుకురానుంది. జీఎస్టీ 2.0 అమలులోకి రావడమే ఇందుకు కారణం. ప్రతి కుటుంబంలో పొదుపు పండుగ మొదల్కొంది. రైతులు, మహిళలు, యువత, పేదల నుంచి మధ్యతరగతి, వ్యాపారులు, చిన్న వర్తకుల (ఎమ్ఎస్ఎమ్ఈ)ల వరకు.. సమాజంలోని ప్రతి వర్గమూ ఈ సంస్కరణలతో ప్రత్యక్షంగాను, పరోక్షంగా లబ్ధి పొందనుంది. ప్రతి ఒక్కరికీ వికాసం.. మదుపులో గొప్ప వృద్ధి....ప్రతి రాష్ట్రమూ, ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. నాలుగు శ్లాబులుగా ఉన్న జీఎస్టీ రేట్లను రెండు శ్లాబులకు కుదించడం వల్ల సామాన్యులు వినియోగించే నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి" అని మోదీ తెలిపారు. ఆహార ఉత్పత్తులు, ఔషధాలు, సబ్బులు, టూత్‌పేస్టులు, బీమా ఇంకా మరికొన్ని వస్తువులు, సేవలపై జీరో జీఎస్టీ లేదా ఐదుశాతం నామమాత్రం పన్ను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వంటింటి ఖర్చులు తగ్గడం మహిళలకు ఊరటని ఇస్తోందన్నారు. గత ఐదేళ్లలో 25 కోట్లమంది దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారని ప్రధాని తెలిపారు. ఇంటి ఖర్చుల తగ్గి, పొదుపు పెరగడం వల్ల సొంతిల్లు ఏర్పాటుచేసు కోవచ్చు. కొత్త వాహనాలు, వివిధ రకాల ఉపకరణాలు కొనుగోలు చేయవచ్చు. సరదాగా కుటుంబంతో బయటకు వెళ్లి ఇష్టమైన ఆహారం తీసుకోవ చ్చు. విహారయాత్రలకు ప్రణాళికలు రచించవచ్చు" అని ప్రధాని తెలిపారు. జీఎస్టీ ప్రయాణం 2017లో మొదలయిందన్న ఆయన, సాలెగూడులా తయారైన బహు పన్నుల చెల్లింపు చిక్కుల నుంచి వ్యాపారాలకు, పౌరులకు దీనివల్ల ఊరట అందించిందన్నారు. "ఒక దేశం - ఒకే పన్ను'.. అనేది పన్నుల విధానాన్ని సరళతరం చేయడంతోపాటు ప్రజలకు గొప్ప ఊరట అందించింది. ఈ విధానం దేశాన్ని ఆర్థికంగా సమైక్యపరిచింది. పొదుపును ప్రజల చేతుల్లో ఉంచింది" అని శ్లాఘించారు. ఇదంతా 'వికసిత్ భారత్-2047'



లక్ష్యసాధనలో భాగంగా ఆత్మనిర్భర్ భారత్‌కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీఎస్టీ ఊతం ఇవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొనేదీ, అమ్మేదీ స్వదేశీయే కావాలి. స్థానిక ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహిస్తూ, పెట్టుబడుల వాతావరణం ఏర్పడేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి" అని ప్రధాని మోదీ కోరారు.

### ఇండీ కూటమి అసంతృప్తి: అశ్వినీ వైష్ణవ్

ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు, పన్నుల తగ్గింపు పట్ల ఇండీ కూటమి సంతోషంగా లేదని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో పన్నులు తగ్గించలేదని, సంస్కరణలు చేపట్టలేదని విమర్శించారు. యూపీఏ హయాంలో సిమెంట్‌పై 30% పన్ను వసూలు చేస్తే, ఇప్పుడు 18% ఉందని చెప్పారు. శానిటరీ ప్యాడ్లపై యూపీఏ ప్రభుత్వం 13 శాతం ట్యాక్స్ వేయగా, తమ ప్రభుత్వం పన్ను వసూలు చేయట్లేదని తెలిపారు. కాఫీపై పన్ను 30 నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు.

## తాల్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ముఖ్య అతిథిగా కేటీఆర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 23**
తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ సాయి గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24, 2025న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు.

# ఆయుధాలు అప్పగించాలి..

**మల్లోజుల వేణుగోపాల్‌కు మావోయిస్టు కేంద్ర కమిటీ హెచ్చరిక**

**సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం**





**తొవ్వ,హైదరాబాద్ సెప్టెంబర్ 23:** సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని లేఖ రాసిన మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హెూదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేక విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండిరచింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు.

**సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం..**

మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హెూం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హెూం శాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత (అజ్ఞాత నేత) ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ప్రధాని, కేంద్ర హెూంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హెూంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్టు ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరులతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు 28 మంది కేంద్ర కమిటీ సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు వెల్లడిరచారు.

# చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి మాది కాదు

**- రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది**

**- హెూంమంత్రి వంగలపూడి అనిత**



**తొవ్వ ఏపీ,సెప్టెంబర్ 23:** చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి తమది కాదని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా 2019-24 కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై మండలిలో మంగళవారం నాడు ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు హెూంమంత్రి అనిత ఈ మేరకు సమాధానమిచ్చారు.గత ప్రభుత్వం చాలామందిపై అక్రమ కేసులు పెట్టిందని తెలిపారు. అమరావతి రైతులు రాజధాని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారని పేర్కొన్నారు. తనపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడితే కడప కోర్టుకు హాజరయ్యానని చెప్పారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులపై గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వంగలపూడి అనిత తెలిపారు. పోలీసు, లా డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు చేసిన ఆందోళనలకు దిగితే 149 కేసులు పెట్టారని వంగలపూడి అనిత తెలిపారు. వాటిలో 80 శాతం కేసులను ఇప్పటికే ఎత్తివేశామని పేర్కొన్నారు. మిగిలిన కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- **రేపటి నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు**
- **సామాన్య భక్తుల కోసం అన్ని ప్రివిలేజ్ దర్శనాల రద్దు**
- **భక్తులకు 16 రకాల ప్రత్యేక వంటకాల పంపిణీకి ఏర్పాట్లు**
- **పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్, చెప్పుల కోసం క్యూఆర్ కోడ్**
- **4,700 మంది పోలీసులు, 3000 సీసీ కెమెరాలతో భారీ భద్రత**
- **భక్తులకు అందుబాటులో రోజూ 8 లక్షల లడ్డూలు**



కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్న ఈ వేడుకలకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సామాన్య భక్తులకే అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మాడ వీధుల్లో స్వామివారి వాహన సేవలను కనులారా వీక్షించేందుకు గంటల తరబడి వేచి ఉండే భక్తులకు ఈ ఏడాది ప్రత్యేకంగా 16 రకాల వంటకాలను అందించనున్నారు. రద్దీని నియంత్రించేందుకు, ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సుమారు 35,000 మంది భక్తులను రీఫిల్లింగ్ పద్ధతిలో గ్యాలరీల్లోకి అనుమతించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. మాడ వీధుల బయట ఉన్న భక్తులు కూడా ఉత్సవాలను చూసేందుకు వీలుగా 36 భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతకు టీటీడీ పెద్దపీట వేసింది. 3,000 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయగా, 4,700 మంది పోలీసులు, 2,000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది భక్తులకు రక్షణ కల్పించనున్నారు. భక్తుల సేవలో 3,500 మంది శ్రీవారి సేవకులు పాలుపంచుకోనున్నారు. కొండపైకి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రతి 4 నిమిషాలకు ఒక బస్సును నడపనున్నారు. ఈసారి పారిశుద్ధ్య నిర్వహణ కోసం టీటీడీ సాంకేతికతను వినియోగిస్తోంది. సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు, భక్తుల నుంచి ఫీడ్‌బ్యాక్ స్వీకరించేందుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. భక్తులు ఎక్కడపడితే అక్కడ వదిలివేసే చెప్పుల సమస్యను అధిగమించేందుకు వినూత్నంగా క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా సమస్య 90 శాతం పరిష్కారమైందని అధికారులు చెబుతున్నారు.

# గుండెపోటుతో ఆర్టీసీ బస్సులోనే కండక్టర్ మృతి



**తొవ్వ ,ఏపీ,సెప్టెంబర్ 23:** విజయనగరం జిల్లా శృంగవరపుకోట ఆర్టీసీ డిపోనకు చెందిన కండక్టర్ ఈశ్వరరావు గుండెపోటుతో మరణించాడు. విధి నిర్వహణలో భాగంగా వైజాగ్ నుంచి తిరిగొస్తున్న సమయంలో మార్గమధ్యలోనే విపరీతమైన ఛాతీనొప్పితో పడిపోయాడు. బస్సును వెనక్కి తిప్పి ఆస్పత్రికి తీసుకెళ్లినప్ప టికీ లాభం లేకుండా పోయింది. వివరాల్లోకి వెళ్తే.. ఈశ్వరరావు (51) విజయనగరం జిల్లా శృంగవరపుకోట ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం కొట్టాం-విశాఖ-కించుమండ మార్గంలో విధులకు హాజరయ్యాడు. అక్కడి నుంచి వైజాగ్‌కు తిరిగివస్తున్న సమయంలో మార్గమధ్యలోనే సరిపల్లి గ్రామం వద్దకు రాగానే ఛాతిలో నొప్పిగా అనిపించింది. ఇదే విషయాన్ని డ్రైవర్‌కు చెప్పాడు. వెంటనే స్పందించిన డ్రైవర్ నాయుడు.. బస్సును వెనక్కి తిప్పి పెందుర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లాడు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే ఈశ్వరరావు మరణించినట్లుగా నిర్ధారించారు. హాజరై వైజాగ్ నుంచి తిరిగివస్తుండగా.. మార్గమధ్యలోనే సరిపల్లి గ్రామం దగ్గరకు రాగానే గుండెల్లో నొప్పిగా ఉందంటూ డ్రైవర్ దృష్టికి తీసుకెళ్లాడు.

# కూతురు ముందే భార్యను పొడిచి చంపిన భర్త


**తొవ్వ డెస్క్ ,సెప్టెంబర్ 23:**



**బెంగుళూరు:** కర్నాటకలో దారుణం జరిగింది. 32 ఏళ్ల మహిళను ఆమె భర్త చంపేశాడు. 12 ఏళ్ల కూతురు ముందే పొడ చేశాడు. ఈ ఘటన స్థానిక బస్టాండులో జరి గింది. బాధితురాలను రేఖగా, నిందితుడిని లోహితస్వగా గుర్తిం చారు. ఆ ఇద్దరూ కొన్నాళ్లు సహజీవనం చేశారు. మూడు నెలల క్రితమే వాళ్లు పెళ్లి చేసుకున్నారు. దీనికి పూర్వమే రేఖ గతంలో పెళ్లి చేసుకున్నది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మొదటి భర్త నుంచి ఆమె వేరుగా ఉంటోంది. లోహితస్వ కూడా విడాకులు తీసుకున్న వ్యక్తే. అయితే రెండో పెళ్లి చేసుకున్న తర్వాత ఇద్దరూ కిరాయి తీసుకుని కలిసి ఉంటున్నారు. రేఖ పెద్ద కూతురు ఆమెతోనే ఉంటోంది. చిన్న కూతురు మాత్రం రేఖ పేరెంట్స్ వద్ద ఉంటోంది.రెండో పెళ్లి చేసుకున్న తర్వాత రేఖ, లోహితస్వ.. కర్నాటకలోని సిర పట్టణం నుంచి బెంగుళూరుకు మకాం మార్చారు. తాను జాబ్ చేస్తున్న కాల్ సెంటర్‌లోనే రేఖ తన భర్తకు డ్రైవర్ ఉద్యోగం ఇప్పించింది. కానీ కొన్నాళ్ల నుంచి రేఖపై భర్తకు అనుమానాలు పెరిగాయి. మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నందుకు ఆగ్రహించాడు. అయితే లోహితస్వ అకస్మాత్తుగా అటాక్ చేశాడు. బస్ స్టాప్ వద్ద కూతురితో కలిసి వేయిటింగ్ చేస్తున్న రేఖపై కత్తితో దాడి చేశాడు. డజన్ల సార్లు పొడిచేశాడు. ఆ తర్వాత ఆ స్పాట్ నుంచి పరారీ అయ్యాడతను. స్థానికలు ఆమెను సమీప ఆస్పత్రికి తీసుకెళ్లినా, గాయాల వల్ల ఆమె ప్రాణాలు కోల్పోయింది. కామాక్షీపాల్యా పోలీసు స్టేషన్‌లో మర్డర్ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# రేయ్, రేయ్ అవేం పిచ్చి పనులు రా..

**కాలువలో ఈతకొట్టేందుకు వెళ్లిన కొందరు యువకులు..**



సోషల్ మీడియాలో వైరల్ అయ్యే కొన్ని దృశ్యాలు జనాలను తీవ్ర భయాందో ళనకు, ఆశ్చర్యానికి గురిచేస్తాయి. తాజాగా కొందరు పిల్లలకు సంబంధించిన అలాంటి వీడియోనే జనాలను ఆశ్చర్యానికి గురిచేసింది. నీటి మధ్యలో ఉన్న ఒక స్థంభంపైకి ఎక్కిన కొందరు పిల్లలు ఏకంగా హైటెన్షన్ వైర్లను పట్టుకొని ఊయల ఊగినట్టు ఊగారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియో ప్రకారం.. ఒక కాలువలో భారీగా నీరు ప్రవహిస్తుంది. ఆ కాలువ మధ్యలో ఒక విద్యుత్ స్తంభం ఉంది. కాలువలో ఈతకొట్టేందుకు వెళ్లిన కొందరు యువకులు.. అక్కడే ఉన్న విద్యుత్ స్థంభాన్ని చూశారు. ఇక దానిపై ఎక్క నీటిలో దూకేందుకు ప్రయత్నించారు. కొంతమంది పిల్లలు అయితే ఏకంగా విద్యుత్ స్తంభంపైకి ఎక్కి హైటెన్షన్ వైర్లను పట్టుకొని వేలాడుతూ నానా హంగామా చేశారు. తర్వాత కొట్టిసేపటి దాని పట్టుకొని కాలువలోకి దూకాడు. అతని వెంటనే మరో యువకుడు కూడా ఇలానే చేశాడు. అయితే ఇది కొందరు స్థానికులు షాక్‌కు గురయ్యారు. ఒకవేళ సడెన్‌గా ఆ హటెన్షన్ వైర్లలో కరెంట్ పాస్ అయితే పరిస్థితి ఏమిటి.. వారు అక్కడే బూడిదైపోతారు కదా అనే భయాందోళన వ్యక్తం చేశారు. అయితే అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు ఈతతంగాన్నంత వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్తా ఇప్పుడు ట్రెండిరగ్ మారింది. ఈ వీడియో చూసిన చాలా మంది.. ఎప్పుడు ఇలాంటి ప్రాణాంతకమైన పనులు చేయకూడదని.. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని కామెంట్స్ చేశారు. అయితే ఈ సంఘటన ఎక్కడ జరిగిందనే దాని గురించి మాత్రం ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు. సోషల్ మీడియాలో ఈ వీడియో పోస్ట్ యూజర్ కూడా లోకేషన్ మెన్షన్ చేయలేదు.

# 23 నెలల తర్వాత జైలు నుంచి విడుదలైన ఆజంఖాన్



**సీతాపూర్:** సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ ఆజంఖాన్ ఉత్తరప్రదేశ్ సీతాపూర్ జైలు నుంచి మంగళవారంనాడు విడుదలయ్యారు. 23 నెలలు జైలులో గడిపిన అనంతరం బెయిలుపై ఆయన బయటకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే ఆయన విడుదల కావాల్సి ఉన్నప్పటికీ లీగల్ ప్రక్రియ కారణంగా జాప్యం తలెత్తింది. కోర్టు విధించిన జరిమానా కట్టకపోవడంతో జాప్యం తలెత్తినట్టు జైలు అధికారులు తెలిపారు. ఆజంఖాన్‌ను రిసీవ్ చేసుకునేందుకు ఆయన కుమార్ అదీబ్ ఆజంఖాన్, పెద్దఎత్తున మద్దతుదారులు ఉదయం 9 గంటలకు జైలు గేట్ల దగ్గరకు చేరుకున్నారు. అయితే వారిని బయటే వేచిచూడాలని పోలీసులు అధికారులు చెప్పారు. ఉదయం పేపర్ వర్క్ సమయంలో రాంపూర్ కోర్టులో పెండిరగ్‌లో ఉన్న కేసుకు సంబంధించి ఆయన జరిమానా చెల్లించలేదని అధికారులు గుర్తించారు. ఆ కేసులో రెండు సెక్షన్ల కింద రూ.3,000, రూ.5,000 జరిమానా పడిరది. ఉదయం 10 గంటలకు రాంపూర్ కోర్టు తెరిచిన వెంటనే జరిమానా కట్టి, ఆ విషయాన్ని ఫ్యాక్స్ ద్వారా సీతాపూర్ జైలుకు తెలియజేయడంతో ఆజంఖాన్ జైలు బయటకు వచ్చారు. ఖాన్ విడుదలకు ముందు సీతాపూర్ సిటీలో సెక్షన్ 144 విధించారు.

**అలహాబాద్ హైకోర్టు బెయిలు**

క్వాలిటీ బార్ భూఆక్రమణ కేసులో ఈనెల 18న అలహాబాద్ హైకోర్టు ఆజంఖాన్‌కు బెయిలు మంజూరు చేసింది. రాంపూర్ దుంగార్‌పూర్ కాలనీలో నివాసులను బలవంతంగా ఖాళీచేయించారనే ఆరోపణకు సంబంధించిన మరో కేసులో కూడా సెప్టెంబర్ 10న ఆయనకు హైకోర్టు బెయిలు ఇచ్చింది. కాగా, రోడ్డు దిగ్బంధం, ప్రజాఆస్తుల విధ్వంసానికి సంబంధించిన 17 ఏళ్ల క్రితం నాటి కేసులో ఆజంఖాన్‌ను ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా ఈ ఏడాది మొదట్లో ప్రకటించింది. జస్వంత్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎన్నికైన ఆజంఖాన్ బహుజన్ సమాజ్ వాదీ పార్టీలో చేరుతారనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే అవన్నీ అబద్ధాలేనని, సమాజ్‌వాదీ పార్టీ పూర్తిగా తనవెంటనే ఉందని ఆయన తెలిపారు.

# క్షుద్ర పూజల కోసమేనా ...?

## నగ్నంగా శ్మశానంలోకి ప్రవేశించి.. మహిళ శవాన్ని బయటకు తీసి..




మధ్య ప్రదేశ్‌లో ఓ దారుణ సంఘటన చోటుచేసుకుంది. శ్మశానంలోకి ప్రవేశించిన ఇద్దరు యువకులు రెండు సమాధుల్లోంచి శవాలను బయటకు తీశారు. ఏం చేశారో ఏమో తెలీదు కానీ, కొన్ని గంటల తర్వాత ఆ రెండు శవాలను సమాధుల బయట పడేసి పోయారు. ఇదంతా ఒంటిపై దస్తులు లేకుండానే చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖంద్వా నగరంలోని బడా ఆవార్ ప్రాంతంలో ముస్లిం కమ్యూనిటీకి చెందిన ఓ పెద్ద శ్మశాన వాటిక ఉంది. ఆదివారం రాత్రి ఓ ఇద్దరు యువకులు ఒంటి మీద దుస్తులు లేకుండా శ్మశానంలోకి ప్రవేశించారు. తాము చేసే పని ఎవ్వరికీ తెలియకుండా ఉండటానికి ఓ యువకుడు అక్కడి సీసీటీవీ కెమెరాకు అడ్డంగా గుడ్డ ముక్కను పెట్టాడు. తర్వాత శ్మశానంలో కలియతిరిగారు. రెండు రోజుల క్రితం పాతిపెట్టిన ఓ మహిళ సమాధిని తవ్వారు. శవాన్ని బయటకు తీశారు. తర్వాత ఓ పాత సమాధిని కూడా తవ్వి శవాన్ని బయటకు తీశారు. ఆ రెండు శవాలను బయటకు తీసి వారు ఏం చేశారో అంతుచిక్కని మిస్టరీగా మిగిలిపోయింది. ఆ ఇద్దరు యువకులు కొన్ని గంటల తర్వాత రెండు శవాలను సమాధుల బయట



పడేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం శ్మశానం వైపు వచ్చిన ఓ వ్యక్తి శవాలు బయట పడి ఉండటం చూశాడు. వెంటనే ఊర్లో వాళ్లకు సమాచారం ఇచ్చాడు. నిమిషాల్లో పెద్ద సంఖ్యలో జనం శ్మశానానికి చేరుకున్నారు. పోలీసులకు కూడా సమాచారం వెళ్లింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడి పరిస్థితి సమీక్షించారు. గ్రామస్తులు మళ్లీ ఆ రెండు శవాలను సమాధుల్లో పాతిపెట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరా ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులను విచారిస్తున్నారు. కాగా, గత మే 20వ తేదీన కూడా ఆ శ్మశానంలో ఇలాంటి సంఘటన ఒకటి చోటుచేసుకుంది. అప్పుడు ఏకంగా ఆరు సమాధుల్ని దుండగులు తవ్వి శవాలను బయటకు తీశారు. దీంతో భయపడిపోయిన ముస్లిం కమ్యూనిటీ శ్మశానంలో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసింది.

# గ్రూప్ 1పై రాజకీయ దుష్ప్రచారం




గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిర్వహించటం చేతకాని తొలి గ్రూప్ 1 పరీక్షను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదకొండు సంవత్సరాల తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించింది. ఇది చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ ఓర్వలేకపోతోంది. రాజకీయ లబ్ధి కోసం గ్రూప్ 1 పరీక్షను అడ్డుకునేందుకు అనేక కుట్రలు పన్నుతోంది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయి అనేది బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ ప్రేరేపితమైన ఒక కట్టుకథ మాత్రమే. మొత్తం 21,093 మంది మెయిన్స్ రాస్తే, 563 మంది మాత్రమే గ్రూప్ 1 అధికారులుగా నియామకం అవుతారు. మిగతా 21,530 మంది సహజంగానే అసంతృప్తితో ఉంటారు. వీరి అసంతృప్తికి, అధికారానికి దూరమైన బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. అభం శుభం ఎరుగని ఈ సాధారణ నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి ద్వారా గ్రూప్ 1పై విషప్రచారం చేయించారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ పార్టీ కొంత మంది ప్రైవేటు కోచింగ్ సెంటర్ యజమానులని ఎమ్మెల్సీలు చేస్తామనీ, ఎమ్మెల్యే టిక్కెట్లు ఇస్తామనీ ఆశపెట్టింది. పారదర్శకంగా జరిగిన గ్రూప్ 1 పరీక్షలపై వారితో పథకం ప్రకారం దుష్ప్రచారం చేయిస్తున్నది. ఇది కోచింగ్ సెంటర్ యజమానులకి లాభదాయకం. పరీక్ష వాయిదా పడితే కోచింగ్ పేరుతో మళ్ళీ లక్షలు దండుకోవచ్చు, లేదా రాజకీయంగా పలుకుబడి పెంచుకోవచ్చు. హైకోర్టు ఏక సభ్య ధర్మాసనం మూల్యాంకనంలో తెలుగు మాధ్యమం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థుల మధ్య మార్కుల వ్యత్యాసం ఉందన్న పిటీషనర్ల వాదనలతో ఏకీభవించింది. టీజీపీఎస్సీ వాదనలను తోసిపుచ్చింది. పునర్ మూల్యాంకనం చేయాలి, లేకుంటే మెయిన్స్ రద్దు చేసి తిరిగి మళ్ళీ నిర్వహించాలి అనే తీర్పును హైకోర్టు వెలువరించింది. ఈ తీర్పు ఇటు టీజీపీఎస్సీకి అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుకు ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆ తీర్పును హైకోర్టు ద్విసభ్య ధర్మాసనంలో సవాలు చేస్తున్నట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. గ్రూప్ 1లో విజేతలుగా నిలిచిన 563 మంది అభ్యర్థులు కూడా హైకోర్టు తీర్పును రాష్ట్ర హైకోర్టు ధర్మాసనంలో సవాలు చేస్తున్నట్లు సమాచారం తెలిసింది. దీంతో గ్రూప్ 1 నియామక ప్రక్రియ మరికొంత కాలం ఆలస్యం కానుంది. హైకోర్టు కేవలం గ్రూప్ 1 మూల్యకనంలో తెలుగు మాధ్యమం, ఇంగ్లీష్ మాధ్యమం అభ్యర్థుల మధ్య మార్కుల వ్యత్యాసం ఉందని మాత్రమే చెప్పింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన ఒక తీర్పు ప్రకారం పరీక్షలో కఠిన మూల్యాంకనం %-% సులభ మూల్యాంకనం వలన అభ్యర్థుల మార్కుల్లో తేడా ఉనప్పుడు ఛీఫ్ ఎగ్జామినర్ మోడరేషన్ పద్ధతిలో ఆ మార్కులను స్కేలింగ్ చేసి సరాసరి విధానంలో ఒకే స్థాయికి తీసుకు రావాలి. ఈ విధానం టీజీపీఎస్సీలో లోపించిందని మాత్రమే హైకోర్టు పేర్కొంది. నిజానికి ప్రస్తుతం సివిల్ సర్వీసెస్ పరీక్షలో ప్రతి సంవత్సరం ఎక్కువగా హిందీ మాధ్యమం అభ్యర్థుల కన్నా అత్యధికంగా ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులే ఎంపికవుతున్నారు. మొన్న మన రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఆంగ్ల మాధ్యమంలో పరీక్ష రాసినవారే సివిల్స్‌కి ఎంపికయ్యారు. అదేవిధంగా ప్రిలిమ్స్‌కి మెయిన్స్‌కి వేరు వేరు హాల్ టికెట్స్ ఇచ్చారని ఆరోపణ. నిజానికి పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై రాత పరీక్షల్లో, ఇంకా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జూనియర్ సివిల్ జడ్జ్ పరీక్షల్లో రెండు హాల్ టికెట్ల విధానం ఉంది. ఆ పరీక్షల్లో జరగని అవకతవకలు గ్రూప్ 1లో ఎట్లా జరుగుతాయో ఆరోపణ చేస్తున్న వారు సమాధానం చెప్పాలి. ఒకే రకమైన మార్కులు 713 మందికి వచ్చాయని మరో ఆరోపణ. ఈ ఆరోపణకి సమాధానంగా టీజీపీఎస్సీ-440 మందికి దగ్గర దగ్గరగా అంటే 430%-%439.5 మార్కులు వచ్చాయని ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన తీవ్రమైన పోటీ పరీక్షల్లో సర్వసాధారణంగా జరుగుతుందని తెలిపింది. సివిల్ సర్వీసెస్‌లోనే గాక, నీట్, ఈఏపీసెట్, జెఇఇ పరీక్షలలో కూడా దగ్గర దగ్గరగా ర్యాంకులు రావటం మనందరం చూస్తాం. అదేవిధంగా 18, 19, పరీక్ష కేంద్రాలలో సుమారు 1656 మహిళా అభ్యర్థుల్లో 76 మంది మహిళా అభ్యర్థులు ఎంపికయ్యారు. 1656 మంది మహిళా అభ్యర్థుల్లో 563 ఉద్యోగాలకు 500 మందో 400మందో ఆ రెండు పరీక్షా కేంద్రాల నుండి ఎంపికైతే అనుమానం వ్యక్తం చేయాలి కానీ, 76 మంది ఎంపిక కావటం అనేది సహజసిద్ధమైన ప్రక్రియే! తెలంగాణలో తొలి గ్రూప్ 1 భర్తీ కాకుండా బీఆర్ఎస్ నేతలు రాజకీయంగా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి. రష్యన్ విప్లవ కారుడు లెనిన్ చెప్పినట్లు- ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలుసుకోలేనంత వరకు నిరుద్యోగులు నష్టపోతూనే ఉంటారు.

# విజయ్ వర్సెస్ ఉదయనిధి..

ఒక్క చెట్టును గట్టిగా ఊపితే పది మంది నటులు కింద పడతారనీ, పైగా వాళ్లంతా తెల్ల పంచెలు కట్టుకుని రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారనీ తమిళనాడులో సరదాగా వినిపించే ఒక జోక్. నాడు ఎంజీఆర్ దూసుకొచ్చారు. తర్వాత జయలలిత డీఎంకేను గట్టి దెబ్బకొట్టారు. రజనీకాంత్ వద్దామనుకుని చాలా పర్యాయాలు వెనక్కి తగ్గారు. కమల్ హాసన్ వచ్చారు. ఒంటరిగా ఏమి చేయలేక డీఎంకే పంచన చేరి రాజ్యసభ సీటు తీసుకుని పక్కన కూర్చున్నారు. ఈసారి ఇళయ దళపతి (యువ నాయకుడు) విజయ్ గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చారు. రజనీకాంత్ తర్వాత అగ్రనటుడిగా అందిపుచ్చుకున్న ఇమేజ్‌తో జోసఫ్ విజయ్ చంద్రశేఖర్ తమిళ రాజకీయ యవనికపై అడుగుపెట్టగానే ఆయన అభిమానుల్లో ఒక ఉద్వేగం, ఒక ఉద్రేకం పెల్లుబికింది. డీఎంకే, అన్నాడీఎంకేతో విసిగిపోయిన తటస్థులకు విజయ్ ఆశాకిరణంగా కూడా కనిపిస్తున్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఎంతో దూరం లేవు. అన్నాడీఎంకే ముక్కలైంది. బీజేపీ దూరం జరిగింది. డీఎంకే బలంతో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ మరోసారి సిద్ధమవుతోంది. వీళ్లందరినీ దాటుకుని ముందుకు వెళ్లేందుకు విజయ్ రంగంలోకి దిగారు. ఆయన వచ్చిన టైమ్, టైమింగ్ కూడా ఆమోదయోగ్యంగానే ఉంది. పార్టీ పెట్టిన రెండేళ్ళలోపే ఆయన ఎన్నికలకు వెళ్తున్నారు. అంటే వేడిలో వేడిగా గెలిచెయ్యాలన్నది ఆయన ఆలోచన కావచ్చు. విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) వ్యవస్థాపన ఒక కీలక సమయంలోనే జరిగింది. అన్నాడీఎంకేలో తీవ్ర విభేదాలతో ఆ పార్టీలో ఐదు గ్రూపులు తయారై మాజీ సీఎం ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వానికి ఎసరు వచ్చిన తరుణంలోనే విజయ్ రాజకీయాల్లోకి వచ్చారు. పైగా అన్నాడీఎంకేను ఛిన్నాభిన్నం చేస్తే మహారాష్ట్ర తరహాలో తాము బలపడే అవకాశం ఉందని బీజేపీ అంచనా వేసుకుంటున్న తరుణంలోనే విజయ్ నేనున్నానని చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తమిళనాట 18శాతం ఓట్లు రావడం కూడా కీలకాంశమే అవుతుంది. ఎంజీఆర్, జయలలిత అభిమానుల్లో ఒక వర్గం ప్రస్తుత అన్నాడీఎంకే నాయకత్వంపై విసుగుచెంది లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేశారు. ప్రతీసారీ వాళ్లు బీజేపీవైపే ఉండకపోవచ్చు. విజయ్ వైపుకు వాళ్లు తమ దృష్టిని మళ్లించే అవకాశాలు కూడా లేకపోలేదు. ఎన్నికలకు నాలుగు నెలల సమయం ఉండగానే విజయ్ తన జిల్లాల పర్యటన మొదలు పెట్టారు. తిరుచ్చిలో జరిగిన తొలి పర్యటనతో ఆయన నటుడి నుంచి రాజకీయ నాయకుడిగా పరిణతి చెందుతున్న సంకేతాలను ఇచ్చింది. ఎయిర్‌పోర్టు నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న సభాస్థలికి వెళ్లేందుకు నాలుగు గంటలు పట్టిందంటే అభిమానుల సందోహం ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. తటస్థులే గాక ఇతర పార్టీల అభిమానులు, ముఖ్యంగా యువకులు, టీనేజర్లు ఎక్కువగా వచ్చారు. తమిళ గ్రామీణ ప్రజానీకం ఈసారి విజయ్ వెంట నడించేందుకు సిద్ధంగా ఉన్నారు. దానికి తోడు సినీ గ్లామర్‌తో జనాకర్షణ ఖాయం. అయినా విజయ్‌కు కొన్ని పరిమితులున్నాయి. జెండాలు పట్టుకున్న వాళ్ళంతా అనుకూల ఓటర్లు కాదన్నది ఆయన గుర్తించాలి. గెలిస్తే తాను ఏం చేయబోతున్నానో విజయ్ బహిరంగంగా చెప్పగలిగినప్పుడే జనం ఆకర్షితులవుతారు. తన పార్టీ విధానాలేమిటో ఆయన వివరించగలగాలి. సీఎం స్టాలిన్ సహా, రాజకీయ ప్రత్యర్థులంతా అడుగుతున్నది కూడా అదే. విజయ్ రాజకీయ విధానాలేమిటి అన్నదే వారి తొలి ప్రశ్న. విజయ్ ఎవరికి పోటీ, విజయ్‌కు ఎవరు పోటీ? ఈ ప్రశ్న మదిలో మెదిలిన వెంటనే స్టాలిన్ తనయుడైన తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గుర్తుకు వస్తారు. తమిళనాడు ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ ఆయన దిశానిర్దేశం కోసమే ఎదురు చూస్తుంటారని అంతర్గతంగా వినిపిస్తున్న మాట. స్టాలిన్‌కు కూడా వయసు మీరుతున్న తరుణంలో ఏదో ఒక రోజున డీఎంకేకు ఉదయనిధి మాత్రమే వారసుడు అవుతారనే నిర్ణయానికి ఆ పార్టీ నాయకులు, కేడర్ వచ్చారు. అందుకే విజయ్ పార్టీ పెట్టిన వెంటనే డీఎంకే ప్రచార యంత్రాంగం మొత్తం అలర్టయ్యింది. మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ ఉదయనిధికి ఇమేజ్ పెంచే ప్రక్రియ మొదలైంది. ఉదయనిధి చేపట్టే కార్యక్రమాలతో రీల్స్, ప్రోమోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. విజయ్‌ను ఎక్కడా డైరెక్ట్‌గా కౌంటర్ చేయకుండా తెలివిగా వ్యవహరిస్తూ ఉదయనిధిని తమిళనాడుకు ఏకైక నాయకుడిగా నిలబెట్టే చర్యలు మొదలయ్యాయి. ఉదయనిధి కూడా తన తాత కరుణానిధి, తండ్రి ఎంకే స్టాలిన్ తరహాలోనే నాస్తికుడు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఆయన చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. విజయ్ అలా కాదు. ఆయన క్రైస్తవుడు. హిందూ మతంపై కూడా గౌరవాభిమానాలున్నాయి. రాష్ట్ర పర్యటన కోసం చెన్నై నుంచి స్పెషల్ ఫ్లయిట్‌లో తిరుచ్చి వెళ్తూ రాహుకాలం చూసుకుని మరీ ముందే బయలుదేరారని ఆయన అభిమానులు చెబుతున్నారు. ఉదయనిధికి రాజకీయ అనుభవం ఉంది. కుటుంబ వారసత్వంగా కూడా రాజకీయం రక్తంలో లీనమై ఉంది. రాజకీయాలు చూస్తూ పెరిగిన కారణంగా ఎక్కడ ఎలా మాట్లాడాలో కూడా తర్ఫీదు పొందారు. విజయ్‌కు ఎలాంటి రాజకీయ అనుభవం లేదు. సినిమాల్లో డైలాగులతో ఫేమస్ అయ్యారు. కాకపోతే విజయ్ ధైర్యవంతుడు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోగలరని ఆయనతో బాగా పరిచయం ఉన్నవాళ్లు చెబుతారు. అయినా ఎన్నికలు వస్తే ఎలా ముందుకు వెళ్లాలి, ఎవరితో పొత్తు పెట్టుకోవాలో విజయ్ ఇంతవరకు నిర్ణయించుకోలేకపోతున్నారు. ఒంటరిగా గెలవడం కష్టమని మాత్రం విజయ్‌కు అర్థమైంది. ఇప్పటికిప్పుడయితే తమిళనాడులోని అన్ని పార్టీలు విజయ్‌ను తమ రాజకీయ ప్రత్యర్థిగానే చూస్తున్నాయి. ఆయనతో పొత్తుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. డీఎంకే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. విజయ్‌ను పెద్ద నాయకుడిగా పరిగణించేందుకు ప్రయత్నించడం లేదు. ఎక్కడా ఉదయనిధి వర్సెస్ విజయ్ అన్న ఆలోచన రాకుండా చూస్తోంది. స్టాలిన్‌కు రాజకీయ వారసుడైనంత మాత్రాన విజయ్‌తో డైరెక్టుగా రింగులోకి దిగాలా అన్నది డీఎంకే ఆలోచన. అటువంటి ప్రచారమే మొదలైతే%-% అనవసరంగా విజయ్‌కు పబ్లిసిటీ ఇచ్చినట్లవుతుందని వాళ్లకు తెలుసు. అందుకే అన్నాడీఎంకే నేత, మాజీ సీఎం పళనిస్వామిని తమ ప్రధాన ప్రత్యర్థిగా డీఎంకే పరిగణిస్తోంది. ఆయన పదికాలాల పాటు ప్రతిపక్షనేత హోదాలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లుగా ఉదయనిధి ఇటీవల చెప్పుకున్నారు. ఒక గీతను చిన్నదిగా చేసేందుకు మరో పెద్ద గీత గీసినట్లుగా విజయ్‌ను తక్కువ చేసేందుకు పళనిస్వామిని డీఎంకే తమ ప్రత్యర్థిగా నిలబెడుతోంది.

# హైదరాబాదులో మహిళపై హత్యాచారం

**కిస్మత్‌పూర్‌లో మహిళ హత్య కేసును ఛేదించిన సైబరాబాద్ పోలీసులు**

**ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన అధికారులు**

**మహిళపై మొదట కారు డ్రైవర్, తర్వాత ఆటో డ్రైవర్లు అత్యాచారం**

**ప్రతిఘటించడంతో కర్రలతో కొట్టి చంపేసిన కిరాతకులు**

**సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు**

**అరెస్టయిన ముగ్గురికీ నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడి**



తొవ్వ ,సైబరాబాద్ ,సెప్టెంబర్ 23:
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన 32 ఏళ్ల మహిళ కిడ్నాప్, సామూహిక అత్యాచారం, హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్‌తో సహా మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారం రోజుల క్రితం మహిళ మృతదేహం లభ్యం కాగా, పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు. పోలీసులు వెల్లడిరచిన వివరాల ప్రకారం, ఈ కేసులో గులాం దస్తగిరి ఖాన్ (26), మొహమ్మద్ ఇమ్రాన్ (25) అనే ఆటో డ్రైవర్లతో పాటు మేక దుర్గా రెడ్డి అనే కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన బాధిత మహిళ, సెప్టెంబర్ 14న మద్యం మత్తులో ఉండగా కారు డ్రైవర్ దుర్గారెడ్డి కంటపడింది.ఆమెను మాటలతో నమ్మించి తన వాహనంలో ఎక్కించుకున్నాడు. ఆమెకు బీరు, బిర్యానీ కొనిచ్చి సత్మరాయ్‌లోని ఓ ఫంక్షన్ హాల్ సమీపంలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను ఆరాంఘర్ చౌరస్తా వద్ద పిల్లర్ నంబర్ 306 దగ్గర వదిలేసి వెళ్లిపోయాడు. అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లు దస్తగిరి, ఇమ్రాన్.. ఒంటరిగా ఉన్న మహిళను బలవంతంగా తమ ఆటోలో ఎక్కించుకున్నారు. కిస్మత్‌పూర్ బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో, నిందితుడు ఖాన్ కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి ఆమెను హత్య చేశాడు. తర్వాత మృతదేహాన్ని పొదల్లో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత స్థానికులు కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు, సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ఘటనా స్థలానికి వెళ్లే మార్గాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓ ఆటోలో మహిళను తీసుకెళుతున్న దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. వారిచ్చిన సమాచారంతో, మహిళను మొదట ఆరాంఘర్ వద్ద వదిలివెళ్లిన కారు డ్రైవర్ దుర్గా రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. విచారణలో తాను కూడా ఆమెపై లైంగిక దాడి చేసినట్లు దుర్గా రెడ్డి ఒప్పుకున్నాడు. అరెస్టయిన ముగ్గురు నిందితులపై గతంలోనూ దొంగతనాలు, దాడులకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.

# మరో ఐదురోజులు అతిభారీ వర్షాలు..!



**హైద్రాబాద్, సెప్టెంబర్ 23 :**
తెలంగాణలో ఇప్పటికే వర్షాలు దంచికొడుతున్నాయి. జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది. వర్షాలకు వదరలు పోటెత్తుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్–ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 7.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీర ప్రాంతాలు, ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఒడిశా వరకు ద్రోణి కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్లు, 3.1 కిలోమీటర్ల వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26న ఏపీ తీరాన్ని ఆనుకొని వాయువ్య, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో అతిభారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.

# కాంగ్రెస్ ప్రజలపై పన్నుల భారం మోపింది

**- ఎంపీ రఘునందన్‌రావు**



విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామి ని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుమంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తోంది..

**- కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలి**

**- ఎంపీ అరవింద్ ఫైర్**



నిజామాబాద్: కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని విమర్శించారు ఎంపీ ధర్మపురి అర్వింద్. మంగళవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు.కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండిరగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**తెలంగాణ ప్రభుత్వానికి కవిత డిమాండ్**

**స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలన్న కవిత**

**గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడించాల్సిందేనని డిమాండ్**




**తొవ్వ,శ్రీరాంపూర్,సెప్టెంబర్ 23:**
రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికిముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు. కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు.

## నిజామాబాద్‌లో భారీ దొంగతనం

**30 తులాల బంగారం చోరీ**



**తొవ్వ ,నిజామాబాద్ ,సెప్టెంబర్ 23:**
నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసుకున్న దుండగులు ఇంటి యజమానులు బయటకు వెళ్లి తిరిగి వచ్చేలోపు బీరువాలో ఉన్న బంగారు నగలు అపహరించారు. నాగారం ప్రాంతంలోని బ్రాహ్మణ కాలనీలో నివాసం ఉండే పవన్ శర్మ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి పూజలు చేసేందుకు బయటకు వెళ్ళాడు. రాత్రి ఆయన తిరిగి వచ్చేలోపు ఇంటి తాళం ధ్వంసం చేసి ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో అనుమానం కలిగి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి ఉండడంతో అందులో ఉన్న 30 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లుగా బాధితుడు పోలీసులతో తెలిపాడు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన సీఐ ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీం ను రప్పించారు. చోరీ విషయం తెలియడంతో నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి ఘటనా స్థలానికి వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఐదవ తాన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.నగరంలోని ఐదవటానికి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల వ్యవధిలో రెండు భారీ చోరీలు జరగడం పోలీసులకు సవాలుగా మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 18వ తేదీన బాబన్ సహా పహాడి ప్రాంతంలోని ఓ ఇంట్లో సైతం దుండగులు కిటికీ గ్రిల్ తొలగించి ఇంట్లోని పది తులాల బంగారు నగలతో పాటు సుమారు పది లక్షల వరకు కరెన్సీ నోట్లు ఎత్తుకుపోయిన విషయం తెలిసిందే. ఐదు రోజుల క్రితం జరిగిన చోరీలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపినప్పటికీ అందులో ఇంకా ఎలాంటి పురోగతి రాలేద సమాచారం.

## ల్యాండ్ గేర్‌లో దాక్కొని ఢిల్లీకి అఫ్గాన్ బాలుడు



**న్యూఢిల్లీ :** విమానం చక్రాల వద్ద ఉండే ల్యాండిరగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని ఓ అఫ్గానిస్థాన్ బాలుడు(13) ఆదివారం కాబుల్ నుంచి ఢిల్లీ చేరుకున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే ఆ బాలుడిని అఫ్గాన్‌కు పంపించి వేసినట్లు సోమవారం అధికారులు వెల్లడిరచారు. దయం నంబర్ ఆర్‌క్యూ-4401 విమానం చుట్టూ తిరుగుతున్న ఓ బాలుడిని గుర్తించిన కేఏఎం ఎయిర్‌లైన్స్ అధికారులు వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. ఆ విమానం ల్యాండిరగ్ అయి అప్పటికి అరగంట మాత్రమే అయింది. విమానంలోని వెనుక సెంట్రల్ ల్యాండిరగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని తాను ప్రయాణించినట్లు ఆ బాలుడు వెల్లడించాడు.



# పన్నీర్ బిర్యానీ ఆర్డర్ చేస్తే చికెన్ బిర్యానీ వచ్చింది

సాధారణంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలకు సంబంధించిన తప్పిదాల గురించి ఈ మధ్య బాగా వింటున్నాం. అయితే తాజాగా ఓ కోలీవుడ్ హీరోయిన్‌కి తాను జీవితంలో ఎప్పుడూ తినని వంటకాన్ని తినిపించేలా చేసిన ఘటన కలకలం రేపుతోంది. పాపులర్ తమిళ నటి సాక్షి అగర్వాల్ స్విగ్గీ ఆర్డర్‌లో ఎదురైన అనుభవం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.సాక్షి ఇటీవల పన్నీర్ బిర్యానీ తినాలనుకొని ఒక ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా ఆర్డర్ చేసింది. అయితే రెస్టారెంట్ నిర్లక్ష్యం వల్ల ఆమెకు పన్నీర్ బదులుగా చికెన్ బిర్యానీ డెలివరీ అయ్యింది. తాను ఎంతో ఆకలితో ఉన్న సమయంలో, అది పన్నీర్ అనుకుని తినడం మొదలుపెట్టిన సాక్షి సగం తిన్న తర్వాత అసలైన నిజం గుర్తించి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్న ఆమె..నా జీవితంలో ఎప్పుడూ నాన్ వెజ్ తినలేదు. కానీ ఈ తప్పిదం వల్ల నాకు చికెన్ తినిపించేశారు. ఇది చాలా బాధాకరం అంటూ ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆమె షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సాక్షికి అనేక మంది అభిమానులు సానుభూతి తెలుపుతున్నారు. “అయ్యో ఎంత దురదృష్టం!”, “ఇలాంటి తప్పులు ఇటీవల బాగా జరుగుతున్నాయి అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సాక్షి చేసిన పోస్ట్ మాత్రం నెట్టింట వైరల్ అయింది. ఇక సాక్షి అగర్వాల్ తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా సుపరిచితమే. ‘రాజా రాణి’ సినిమాలో అతిథి పాత్రతో తెరంగేట్రం చేసిన ఆమె, తమిళంతో పాటు కన్నడ, మలయాళ చిత్రాలలోనూ నటించింది. 2019లో ‘బిగ్‌బాస్ తమిళ్ సీజన్ 3’లో పాల్గొన్న ఆమె 49వ రోజున హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. తాజాగా “బెస్ట్”, “ఫైర్”, “ది కేస్ డైరీ” వంటి మలయాళ సినిమాలలో నటిస్తూ, వెబ్ సిరీస్‌ల్లోనూ కనిపిస్తోంది. ఏది ఏమైన కూడా ఫుడ్ డెలివరీ సంస్థలు నాణ్యతపై మరింత జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్న విషయాన్ని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. సెలబ్రిటీ అయినా, సామాన్యుడైనా ఫుడ్ డెలివరీ చేసే వారి అశ్రద్ధకు బలి కావల్సిందేనా?

# నా జన్మ సార్ధకమయ్యేది అప్పుడే..

‘స్త్రీకి పరిపూర్ణతనిచ్చేది మాతృత్వమే. ఆ క్షణాల కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నా..’ అని బాలీవుడ్ భామ కత్రినాకైఫ్ అన్నారు. కత్రినా, విక్కీకౌశల్ త్వరలో అమ్మా నాన్న కాబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కత్రిన 9వ నెల గర్భాన్ని మోస్తున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన అనుభూతిని అభిమానులతో పంచుకున్నారామె. ‘అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 30.. ఈ మధ్య రోజుల్ని తలచుకుంటే హృదయం బరువెక్కుతోంది. ఎందుకంటే.. నా జన్మ సార్ధకమయ్యేది అప్పుడే. నేను నా బిడ్డను చూసుకునేది ఆ మధ్య కాలంలోనే. అందుకే కాస్త టెన్షన్‌గా, ఆతృతగా ఉంది.’ అని పేర్కొన్నారు కత్రినా. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే.. తమకు పుట్టబోయే బిడ్డను కొన్నాళ్లపాటు మీడియాకు దూరంగా ఉంచాలని కత్రినా, విక్కీకౌశల్ భావిస్తున్నారట. బిడ్డ పుట్టిన తర్వాత ఆ విషయాన్ని మీడియాకు వెల్లడించాల నుకుంటున్నట్లు ఓ ప్రముఖ బాలీవుడ్ మీడియా తన కథనంలో పేర్కొన్నది.



# రూమర్స్‌పై స్పందించిన మలయాళ బ్యూటీ..

‘కొత్త లోక’ సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నారు నటి కల్యాణి ప్రియదర్శన్. చిత్రంతో ఆమె నటనకు అభిమానులు, సినీ ప్రియులు సోషల్ మీడియా వేదికగా అభినందిస్తున్నారు. తాజాగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి కల్యాణిపై ఓ వెబ్‌సైట్ పోస్టు పెట్టగా ఆమె స్పందించారు. ఆ కథనాన్ని ఆమె ఖండించారు. ‘జీవితమంటే ఏంటో మాకు తెలియాలన్న ఉద్దేశంతో మా పేరెంట్స్ నన్ను, నా సోదరుడిని వియత్నాంలోని అనాథాశ్రమంలో వారంపాటు ఉంచారు. అదో గొప్ప అనుభవం. జీవితాంతం గుర్తుండిపోయే పాఠం” అని కల్యాణి చెప్పినట్టుగా సదరు వెబ్‌సైట్ రాసింది. ‘ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపండి’ అని ఆమె విజ్ఞప్తి చేశారు. దర్శకుడు పియదర్శన్ కూతురు అయిన కల్యాణి ‘హలో’తో నటిగా ప్రయాణం మొదలుపెట్టింది. ఆ తర్వాత ‘చిత్రలహరి’లో మెరిసింది. ఆ తర్వాత తెలుగులో సినిమాలు చేయలేదు. మలయాళం, తమిళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఫాంటసీ కథతో లేడీ ఓరియెంటెడ్ సినిమాగా డొమినిక్ అరుణ్ ‘కొత్త లోక’ను తెరకెక్కించారు. ఆగస్టు 28న విడుదలైన ఈ సినిమా పెద్ద హిట్ అయింది. ఇప్పటి వరకూ రూ.270



కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి మలయాళ సినీ చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది

# అర్ధరాత్రుళ్లు మాత్రమే నా ఇంటికి వచ్చి.. నా భర్తతో..

### గౌతమీ చౌదరి సంచలన వ్యాఖ్యలు

రీతూ చౌదరి ప్రస్తుతం ఎక్కడ విన్న ఇదే పేరు వినిపిస్తుంది. ప్రస్తుతం బిగ్ బాస్ 9 లో కంటెస్టెంట్ గా ఆమె కొనసాగుతుంది. బిగ్ బాస్ 9 లో కొద్దోగొప్పో తెల్సిన ముఖాల్లో రీతూ ఒకరు. యాంకర్ గా కెరీర్ ను ప్రారంభించి నటిగా.. జబర్దస్త్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి గుర్తింపును అందుకుంది. ఇక సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ విమర్శలు ఎదుర్కొంటూనే ఫేమస్ అయ్యింది. రీతూ కెరీర్ అంతా వివాదాలతోనే సాగింది. తండ్రి చనిపోయినా వెంటనే బికినీలో ఫొటోలుపెట్టి సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్ని రేపింది. అయితే అవి ఫేక్ ఫోటోలు అని ఆ తరువాత ఆమె చెప్పుకొచ్చింది. ఇక ఎవరికి తెలియకుండా శ్రీకాంత్ చీమకుర్తి అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. వీరిద్దరూ కలిసి రూ. 700 కోట్ల స్కామ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ స్కామ్ కు తనకు ఎలాంటి సంబంధం లేదని, తన భర్త నుంచి ఎప్పుడో విడిపోయానని రీతూ చెప్పుకొచ్చి బయటపడింది.

### బిగ్ బాస్ లో ఓవర్ యాక్షన్

ఇక ఆ స్కామ్ ద్వారా వచ్చిన గుర్తింపుతో అమ్మడు బిగ్ బాస్ 9 లోకి ఎంట్రీ ఇచ్చింది. అక్కడైనా మంచిగా గేమ్ ఆడి.. ఆడియెన్స్ ను గెలుచుకుంటుంది అనుకుంటే.. అక్కడ కూడా రీతూ బుద్ధి చూపించింది. ఒకపక్క కళ్యాణ్ తో.. ఇంకోపక్క డిమోన్ పవన్ తో రాసుకుపూసుకు తిరగడం, మాట మీద నిలబడకుండా వేరొకరి ఆటను, అవకాశాన్ని పోగొట్టడం చేయడంతో ప్రేక్షకులు.. రీతూపై ఫైర్ అవుతున్నారు. కనీసం నాగార్జున, బిగ్ బాస్ కూడా గౌరవం ఇవ్వకుండా పొగరు చూపిస్తుందని మండిపడుతున్నారు.

### గుట్టు బయటపెట్టిన గౌతమీ చౌదరి

ఇక బిగ్ బాస్ లో రీతూ చేసే పనులకు మండిపోయి ఉన్న అభిమానులకు రీతూ వీడియో ఒకటి బయటకు వచ్చింది. భార్యను వేధించి.. ఈ మధ్యనే పోలీస్ కేసులో ఇరుక్కున్న నటుడు ధర్మ మహేష్ తో కలిసి రీతూ అర్ధరాత్రి లిఫ్ట్ లో నుంచి రావడం, ఆమె చేతిలో ఏదో ఒక చిన్న డబ్బా ఉండడం ఆ వీడియోలో కనిపిస్తుంది. వీరిద్దరూ డ్రగ్స్ తీసుకుంటున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ఇక రీతూపై గౌతమీ సంచలన ఆరోపణలు చేయడం ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. రీతూకి తన భర్త మహేష్ కు ఎఫైర్ ఉన్నట్లు ఆమె చెప్పుకొచ్చింది.

### అర్ధరాత్రుళ్లు మాత్రమే వస్తుంది

రీతూ.. మహేష్ కు చాలా ఏళ్లుగా పరిచయం ఉంది. నేను ప్రెగ్నెంట్ గా ఉన్నప్పటి నుంచి వారిద్దరి మధ్య ఎఫైర్ ఉంది. చాలాసార్లు నేను లేకుండా ఆమె నా ఇంటికి వచ్చి వెళ్తుంది. అది కూడా అర్ధరాత్రి 1 గంటకు వచ్చి 4 గంటలకు వెళ్ళిపోతుంది. ఆ




సమయంలో నా భర్తతో ఆమెకు ఏం పని..? ఉదయం ఎందుకు రాదు. నేను ఇంట్లో ఉన్నా కూడా వారు నన్ను పట్టించుకోరు. తాగుతారు.. ఇష్టం వచ్చినట్లు తిరుగుతారు. బిగ్ బాస్ కు వెళ్లే ముందు కూడా వీరు కలిశారు. నేను ఇంతగా పోరాడుతున్నా కూడా అది పట్టించుకోకుండా అతను.. ఆమెతో తిరుగుతున్నాడు అంటూ ఆమె చెప్పుకొచ్చింది.

### రీతూ కెరీర్ పరిస్థితి ఏంటి

గౌతమీ చెప్తున్న విషయాల్లో నిజమెంత అనేది ఎవరికీ తెలియదు. అయితే వీడియోలను బట్టి.. ఆ సమయంలో వాళ్ళింట్లో ఆమె ఎందుకు ఉన్నది అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నా కూడా గౌతమీ.. ఇప్పుడే ఎందుకు బయటపెట్టింది. బిగ్ బాస్ లో ఆమెను బ్యాడ్ చేయాలనా.. ? లేకవేరే కారణం ఏదైనా ఉందా.. ? ఇంత జరిగాకా హౌస్ నుంచి బయటకు వచ్చిన రీతూ పరిస్థితి ఏంటి. ఇప్పటికే ఈ వీడియోలు చూసిన నెటిజన్స్ బిగ్ బాస్ హౌస్ నుంచి ఆమెను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నారు. మరి ఇన్ని అడ్డంకుల నుంచి రీతూ ఎలా బయటపడుతుంది అనేది చూడాలి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తక్షణమే చేనేత రుణమాఫీ అమలు చేయాలి

## . చేనేత జన సమైక్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం

**యాదాద్రి జిల్లా రామన్నపేట తొవ్వ, సెప్టెంబర్ 23:**



చేనేత రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని స్థానిక తాసిల్దార్ కు చేనేత జన సమైక్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. సిల్క్ నూలు ధరలు విపరీతంగా పెరిగి,గిట్టుబాటు ధర లేక ప్రభుత్వ సహకారం లేక చేనేతను నమ్ముకున్న తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వము 14 నెలల క్రితం చేనేత రుణమాఫీ ప్రకటించి ఇప్పటి వరకు రుణమాఫీ ని అమలు చేయకపోవడం వల్ల బ్యాంకర్లు మూడు నెలలకు లక్ష పైన ఉన్న రుణమాఫీ కట్టండి మిగతా రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుంది అని చెప్పినప్పటి నుండి ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి లక్ష పైన ఉన్న రుణాన్ని బ్యాంకర్లకు చెల్లించడం జరిగిందని,అయినా కూడా ఇప్పటివరకు లక్ష లోపు ఉన్నటువంటి రుణాన్ని కూడా మాఫీ చేయకపోవడం,ఒకవైపు నేసిన వస్త్రాలు గిట్టుబాటు లేక ఇక్కడ బ్యాంకర్లు ఒత్తిడికి తట్టుకోలేక ఇప్పటికే జిల్లాలో ఇద్దరు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి రుణమాఫీని అమలు చేసి చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఆపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాపోలు సత్యనారాయణ, మిర్యాల నాగార్జున, సాయిని అంజయ్య, కర్ణాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీని సన్మానించిన మోకుదెబ్బ నాయకులు ........

**నర్సంపేట, సెప్టెంబర్ 23, తొవ్వ న్యూస్:**



నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు శ్రీ కంఠ మహేశ్వర ఆలయం ఆవరణలో మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా గౌడ సంఘం పదవి బాధ్యతలు చేపట్టిన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. గౌడ సంఘ కమిటీకి, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ అండగా నిలుస్తుందన్నారు. అక్టోబర్ 4 నుండి 7 వరకు జరిగే శ్రీ కంఠ మహేశ్వరా స్వామి కళ్యాణ వేడుకలు విజయవంతం చేయుటకు అందరం కలిసి కట్టుగా ఉండి ఐక్యతను చాటుతామని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు గిరగాని కిరణ్ గౌడ్, మోకుదెబ్బ నాయకులు గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జులూరి హరిప్రసాద్ గౌడ్, గందసిరి సాంబ్రాజ్యం గౌడ్, జూనూరి నరేష్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,గాదెగోని బాబు గౌడ్, గిరాగాని రమేష్ గౌడ్, తాబేటీ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా బైరు శంకరయ్య

**యాదాద్రి జిల్లా రామన్నపేట, తొవ్వ సెప్టెంబర్ 23:**




మండలంలోని జనంపల్లి గ్రామంలో కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా దశరథ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. నూతన అధ్యక్షులుగా బైరు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నోముల సైదులు, కార్యదర్శిగా పబ్బు వెంకటేష్, డైరెక్టర్లుగా నోముల చిన్న నరసింహ, కూనూరు నవీన్, పనసం నరసింహ, బైరు వెంకన్న, బైరు యాదయ్య, పనసం మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బైరు శంకరయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, కల్లు గీత సహకార సంఘం బలోపితానికి కృషి చేస్తూ, అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఆలేరు విద్యార్థులు

**తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 23.**



గత వారం రోజులుగా కురవిలో మహబూబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్స్ బాలుర క్యాంపు యందు ఈరోజు జరిగిన ఫైనల్ సెలక్షన్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆలేరు విద్యార్థులు బానోతు సాయి చరణ్, ఎండి సమీర్ , నవదీప్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సంద వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి జాయింట్ సెక్రటరీలు చాంప్లా నాయక్, రాసమల్ల అనిల్ పాల్గొన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ ఇమామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాస్ గ్రామస్తులు, ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

## బిఆర్ఎస్ సీనియర్ నేత నందారపు రాంచంద్రయ్య గౌడ్ మృతి చాలా బాధాకరం

### మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి

**తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 23**



మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన బారాస సీనియర్ నేత నందారపు రామచంద్రయ్య గౌడ్ మృతి చాలా బాధాకరమని బారాస మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్ అన్నారు. మంగళవారం స్వగ్రామమైన బొడ్లాడలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా సేవలందించడంతోపాటు రాజకీయాల్లో మూడు దశాబ్దాలుగా పైగా పార్టీలకు సేవలందించడం తోపాటుపేద ప్రజల కోసం తనదైన శైలిలో సేవలందించారన్నారు. అలాంటి వ్యక్తిని పార్టీ కోల్పోవడం పార్టీ శ్రేణులను దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాట్లు తెలిపారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గడ్డల రాము, గ్రామ నేతలు మండల నేతలు తదితరులు ఉన్నారు.

## సరైన పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

### ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ విజయలక్ష్మి

**తొవ్వ, నెల్లికుదురు, సెప్టెంబర్ 23**



కిశోర బాల బాలికలకుసరైన పోషక పదార్థాలు అందించడంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తొర్రూరు సెక్టార్ ఐ సి డి ఎస్ ఎ సి డి పి ఓ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లికుదురు సెక్టార్ లో సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో పోషక ఆహార పదార్థాల ప్రదర్శన, బతుకమ్మ ఆట పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు ప్రభుత్వం అందించే పోషక పదార్థాలను సక్రమంగా అందించాలన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు, ఏ పోషక పదార్థాలు తీసుకోవాలో వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలుబతుకమ్మ ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమత్తు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో 26న జరిగే ఆర్%ఢ%బి కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

**యాదగిరి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 23**



రామన్నపేట మండల వ్యాప్తంగా అధ్వానంగా ఆర్&బి రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే ఆర్%ఢ%బి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బలుగూరి అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నవి, సిపిఎం ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి దశలవారీగా అనేక ఉద్యమాలు నిర్వహించిన ప్రజల స్వచ్ఛందంగా వచ్చి నిరసనలు తెలిపిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు. ఎక్కడ కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవు. కనీసం తక్షణం చేయాల్సిన మరమ్మత్తులు కూడా చేయకపోవడంతో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రజల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే కదలి ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ముట్టడికి మండల వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు,ఆవనగంటి నగేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,బోడిగే రజిత,శాఖ కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్,మునికుంట్ల లెనిన్, కునూరు మల్లేశం,శానగొండ వెంకటేశ్వర్లు,గుండాల ప్రసాద్, పావిరాల మత్యగిరి,గంగదేవి అంజయ్య,జోగుల ధనలక్ష్మి,కన్నెబోయిన యాదయ్య,కొమ్ము అంజమ్మ,శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షులుగా కట్యాల,

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

### ఆటో కార్మికుల కోసం కృషి చేస్తా,

**ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడు కాట్యాల వీరన్న,**


**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 23,**



మహబూబాద్ జిల్లా కురవి మండలం కేంద్రంలో మంగళ వారం ఆటో యూనియన్ ఎన్నికలు జరగా అధ్యక్షుడిగా కాట్యాల వీరన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కాట్యాల వీరన్న మాట్లాడుతూ నన్ను ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నుకోవడం పట్ల ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఆటో యూనియన్ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నేడు ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ప్రభుత్వం నుంచి సహాయం అందేటట్లు ప్రభుత్వ అధికారులను ప్రభుత్వ ప్రజాప్రతినిధులను కలిసి కార్మికుల కష్టనష్టాలు వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో ఆటోలు నడపాలంటేనే ఇబ్బందిగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మహిళలకు ఉచిత బస్సు పెట్టడంతో ఆటోలు గిరాకీ లేదని ఆటోలు నడిపే వారి జీవన విధానం రోజురోజుకి దిగజారి పోతుందని ఆయన వాపోయారు. మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శనం దర్శనానికి వచ్చే భక్తులకు ప్రజలకు, ఆటో ప్రయాణికులకు మా ఆటో యూనియన్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని అన్నారు. కార్యదర్శిగా మలోత్ వీరన్న, ఉపాధ్యక్షులు గుగులోత్ రవి, కోశాధికారి కనిగంటి రాజు, మంగు,ఇస్లావత్ భక్ష్య , వీరన్న, చిన్న, బాదవత్ లాలు, భద్రు, సంద వెంకన్న, సళ్ల శ్రీను, కంచం శ్రీను. తదితరు లు పాల్గొన్నారు.

## గంగా వాగు వృధాగా పోతున్న నీరు పరిరక్షించాలని వినతి

**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23**



ఆరుట్ల గ్రామంలో గంగ వాగు వృధాగా పోతున్న నీరు ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు స్పందించి గంగ వాగు నీరును వృధా పోకుండా చూడాలని ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ రైతులు కోరుకుంటున్నారు గంగ వాగుస్తే పెద్ద బంధంలోకి వాటర్ వస్తే ఈ క పెద్ద బంధం చిన్న బంధం నాటకం చెరువు ముద్దరెడి చెరువు ధర్మా చెరువు చిత్తపురం చెరువు నిండడానికి అవకాశాలు ఉంటాయి గంగ బాబు రిపేరు చేయకపోవడం మూలాన పక్క దారికి ప్రవహిస్తున్న నీళ్లు రైతులు ఆందోళనదానికి అదే దారి నీరు వృధా పోగా పెద్ద బంధం చిన్న బంధం అలుగు వెళ్లడం లేదు గంగ వాగు పైన చెక్ డాం కట్టడం మూలాన క్రింద నుండిలీక్ అవుతుండడం మూలంగా నీళ్లన్నీ వృధాగా పోతున్నాయి గంగ వాగు మీద ఉన్న చెక్ డ్యామ్ ను రిపేర్ చేస్తే రైతుల కళ్ళల్లో ఆనందం విరిసెలుతుంది భారీ వర్షాలు వస్తున్న చెరువులు నిండకపోవడం వృధా పోతున్న నీరే కారణం ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రాబ్లం ఎక్కడుందో కనుక్కొని రిపేర్ చేయాలని ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు తక్షణమే లీ కు కాకుండా చూసుకోవాలనిప్రజా సంఘాల అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ కింద ఉన్న రైతులుడిమాండ్ చేస్తున్నారు పాల్గొన్నవారు మాధగోని అనిల్ గౌడ్, పాడుపాకుల శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ లో మహిళ ప్రాణాలు తీసిన అక్రమసంబంధం



తొవ్వ : 23 సెప్టెంబర్,ఎల్బీనగర్ ప్రతినిధి

వివరాల్లోకి ప్రియుడి ఇంట్లో ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకుంది.మహిళ తన ఇంట్లో ఉందని తెలిస్తే పరువు పోతుందని భయపడి సహాయం కోసం ఎవరిని పిలవని యువకుడు.హైదరాబాద్ %-% నాగోల్ పరిధిలో నివాసముంటున్న బానోత్ అనిల్ నాయక్(24) అనే యువకుడితో పరిచయం ఏర్పడి, తనతో గడిపేందుకు నాగోల్ వచ్చిన మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన మహిళ(38).తన కుమారుడు(3)కి చికిత్స చేయిస్తానని చెప్పి వచ్చి, రెండు రోజులు యువకుడి ఇంట్లోనే ఉన్న మహిళ.కూరగాయలకు వెళ్లి వచ్చేసరికి బాత్రూములో హ్యాంగర్‌కు చీరతో ఉరివేసుకుంటున్న మహిళను చూసి షాకైన అనిల్.చుట్టుపక్కన వారిని సహాయం కోసం పిలిస్తే పరువు పోతుందని, తానే తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లేసరికి తుదిశ్వాస విడిచిన మహిళ.భయంతో చేయి కోసుకొని ఆత్మహత్య చేసుకుందామని అనుకోగా, ఎదురుగా ఏడుస్తున్న మూడేళ్ల చిన్నారిని చూసి చేతికి గుడ్డ కట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనిల్.నాగోల్ చేరుకుని అనిల్‌ను కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేసిన మహిళ బంధువులు, కుటుంబ సభ్యులు

## పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష



**తొవ్వ ,ప్రతినిధి ,సెప్టెంబర్ 23:**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే . %-% పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, భవన నిర్మాణాలు వంటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు..ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని వారు ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పనులలో జాప్యం, నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు..అలాగే, అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి అధికారిని గ్రామస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రజల అభిప్రాయాలు సేకరించాలని, పారదర్శకతతో పనులు చేయడం ద్వారానే విశ్వాసం నిలుస్తుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఈ.ఈ. శ్రీనివాస్ రావు, డి.ఇ. రామలింగ చారి, స్పెషల్ ఏ.ఈ. శ్రీనివాస్, ఏ.ఈ. రాహుల్, ఏ.ఈ. మహేష్ తదితర పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు..

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తొవ్వ, గార్ల సెప్టెంబర్ 23:

మహిళలలో రక్తపోటు మధుమేహం, క్యాన్సర్ టి.బి వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ముల్కనూరు వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. ముల్కనూరు పిహెచ్ సి ఆధ్వర్యంలో 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం లో భాగంగా మంగళవారం గార్ల మండలం లోని ముల్కనూరు,పుల్లూరు లోని లింగ్యాతండ,తీర్లాపురం,కోట్యానాయక్ తండ,గండితండ,శేరిపురం-మర్రిగూడెం తదితర గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మహిళల కు షుగర్, బి.పి,క్యాన్సర్, టి.బి వంటి అరోగ్య పరీక్ష లు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో వైద్యులు డాక్టర్ ఎ.నవీన్ కుమార్,సాయి లక్ష్మీ,శ్రీ దివ్య,సూపర్ వైజర్లు ఇస్మాయిల్ బేగ్,విజయలక్ష్మి,వెంకటేశ్వరరావు, ఎఎన్ యంలు,సెకండ్ ఎఎన్ యంలు,ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## నాయిని శ్రీనివాస్ రెడ్డిపై జరిగిన దాడిని ఖండించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

### -జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.




**బయ్యారం,తోవ్వ, సెప్టెంబర్ 23.**

బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డిపైన జరిగిన దాడిని కండించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి.ఈ నెల 21వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ డీసీసీ బ్యాంక్ ముందు ఇద్దరు రౌడీ షీటర్లు ముగ్గురు అనుచరుల చేతిలో గాయాల పాలైన మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ ల్లో చికిత్స పొందుతున్న నాయిని శ్రీనివాస్ రెడ్డినీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పరామర్శించి ధైర్యంగా ఉండమని, దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే విదంగా పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడతానని, అదేవిదంగా సొంత పార్టీ నాయకులపై దాడులకు ఉసిగోలిపే వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకునే విదంగా చేస్తానని అన్నారు

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు: ప్రస్తుత పాలకుల బాధ్యత తీర్చుకోవాలి!

### సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న...




**తొవ్వ : 23 సెప్టెంబర్,**

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపల గిరి క్రాస్‌లో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే కేటాయించాలని,లి సిపిఐ(ఎంఎల్) న్యూ డెమాక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్నలిలి డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో "అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం" అని హామీలు చేసిన ప్రస్తుత పాలకులు ఈ వాగ్దానాలను అమలు చేయలేకపోతున్నారు., ఇది పేదలపై మోసం అని ఘాటుగా ఆరోపించారు.ఈ ఇళ్లు నిర్మాణం పూర్తయి దాదాపు 3సంవత్సరలు గడిచినా,కూడా అవి ఖాళీగా పడి ఉండటం, అర్హులైన పేదలకు కేటాయించకపోవటం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన లింగన్న మాటల్లో, "ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కాకుండా, రాజకీయ లాభాలకు మాత్రమే పనిచేస్తోంది. ఈ ఇళ్లను రాజకీయ కార్పొరేటర్లకు, పార్టీ కార్యకర్తలకు కేటాయించే ప్రణాళికలు ఉంటే, అది పూర్తిగా అనైతికం. ప్రస్తుత పాలకుర్తి.ఎమ్మెల్యే గారు తమ బాధ్యత తీసుకొని, అర్హులైన నిరుపేదలకు వెంటనే ఈ ఇళ్లు కేటాయించాలి. లేకపోతే, ప్రభుత్వంపై ఒత్తిడి చేసి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలి" అని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఈ డిమాండ్‌ను తీవ్రంగా పరిగణించకపోతే, పార్టీ స్థాయిలో విస్తృత పోరాటాలు, ఆందోళనలు చేపట్టాలని హెచ్చరించారు. పేదల హక్కుల కోసం పోరాడటం మాత్రమే మా లక్ష్యమని, రాజకీయాలు ప్రజల సేవకు మాత్రమే ఉండాలని లింగన్న పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు దృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ నాయకులు చిర్ర యాకన్న, ఎస్.కె సాజన్ పాషా,సంపత్, దొనికే ఎల్లయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర మండలాల్లో భారీగా బీఆర్ఎస్ లో చేరికలు

### బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్న ఉప్పరగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ వివిధ కులసంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు

### స్థానిక సంస్థల ఎన్నికల ముందు జోష్‌లో బీఆర్ఎస్, డీలా పడుతున్న కాంగ్రెస్

- గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు





**తొవ్వ ,పెద్దవంగరా ,సెప్టెంబర్ 23:**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంతల వెంకట్ రెడ్డి,పెంతల సంజీవ రెడ్డి,నానాబాల మల్లయ్య,నానాబాల సోమయ్య,యండి చంద్ పాషా, ధర్మరపు సాంబరాజు,ఓరుగటి సోమయ్య,పాశం మైసయ్య, గద్దల యాకయ్య, గద్దల కొమరయ్య, గద్దల వెంకటయ్య, గద్దల అంజయ్య,దుంపల రాము,దుంపల కొమురయ్య,ఓరుగంటి వీరయ్య,పెద్ది యాకయ్య,ఏనుగటి ముత్తయ్య,యాకయ్య తదితరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు సందర్భంగా మాట్లాడుతూ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారు.ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీ చేరుతున్నారంటేనె అర్థం చేసుకోవాలి ఈ ప్రభుత్వ పనితనం ఎంత ఉందో.. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉంది.గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.! కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు,రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు..!! పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.సర్వేలన్నీ మన వైపే ఉన్నాయి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి





జిల్లా ప్రత్యేక సంచిక బుధవారం సెప్టెంబర్ 23:

# ప్రభాత స్మరణీయుడు "నూకల "



**నూకల ఆదర్శాలను ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి**


**పురుషోత్తమాయగూడెం లో నరేష్ రెడ్డి సంవత్సరాబ్ది వేడుకలు**

**మామిడి తోటలో విగ్రహ ఆవిష్కరణ , వేడుకలో పాలొన్న నేతలు ,ప్రజలు**





**తొవ్వ ,మహబూబాబాద్ ,సెప్టెంబర్ 23:**
ప్రతి రోజు ప్రభాత సాయంలో స్మరించుకునే నాయకుడు నూకల నరేష్ రెడ్డి అని అయన జీవితం ప్రజలకు అంకితం అని అయన ఆశయ సాధనకు ప్రతి నాయకుడు యువత ముందుకు సాగాలని నిరంతరం ప్రజల మధ్యలో పదవీ లేకున్నా రాజుల వెలిగాడని పలువురునేతలు నాయకులు దివగంత నేత నూకల నరేష్ రెడ్డి ని శ్లాఘించారు , మంగళవారం సీరోలు మండలం పురుషోత్తమాయగూడెం ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో మహానేత సవత్సరాబ్దిక కార్యక్రమాల్లో భాగంగా అయన విగ్ర ఆవిష్కరణ చేశారు ఈ కార్యకమానికి రాజకీయ కురువృద్ధుడు మాజీ ఎంపీ రామసాయం సురేందర్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , ప్రభుత్వ విప్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ మాజీ మంత్రులు దయాకర్ రావు ,సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్ సుదర్శన్ రెడ్డి వరంగల్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ,వరద రాజేశ్వర్ రావు , జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి లు హాజరై విగ్రవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా నూకల నరేష్ రెడ్డి రాజకీయ ప్రస్థానం నుంచి మొదలు ప్రజా సంక్షేమం , యువత ను ఆకట్టుకున్న తీరును వర్ణించారు అయన చిరకాలం ప్రజల మధ్యలో నిలిచిపోతారని హృదయపూర్వక నివాళి అర్పించారు అయన తనయుడు రాజకీయ వారసుడు నూకల అభినవ్ రెడ్డి కి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధపార్టీలకు చెందిన నేతలు నాయకులు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు ,



నూకల నరేష్ రెడ్డి విగ్రహం ఎదుట నివాళులర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచదర్ నాయక్, డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ తదితరులు



# ఆంజనేయుడు దేవుడే కాదు....

## అమెరికా నేత అలెగ్జాండర్ వివాదాస్పద వ్యాఖ్యలు

తొవ్వ అంతర్జాలం :
అమెరికాలోని టెక్సాస్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు అలెగ్జాండర్ డంకన్ హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర వివాదంగా మా రాయి. కొద్ది నెలల క్రితం అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని షుగర్ ల్యాండ్ లోని శ్రీ



అష్టలక్ష్మి ఆలయంలో 90 అడుగుల హను మాన్ విగ్రహం నిర్మించారు. ఈ విగ్రహం 'స్టాట్యూ ఆఫ్ యూని యన్'గా ప్రసిద్ధి చెందింది. ఈ విగ్రహం 2024 లో ప్రా రంభించబడింది. ఉత్తర అమెరికాలోని అత్యం త ఎత్తైన హిందూ విగ్రహంగా గుర్తించబడింది. ఈ విగ్రహం ప్రారంభం నుంచి వివాదాలకు గురైంది. తాజాగా టెక్సాస్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు అలెక్సాం డర్ డంకన్ స్పందిస్తూ.. టెక్సాస్లో 90 అడుగుల కాంస్య హనుమంతుడి విగ్రహం వీడియోని షేర్ చేస్తూ... 'టెక్సాస్లో తప్పుడు హిందూ దేవుడి తప్పుడు విగ్రహాన్ని ఎందుకు అనుమతిస్తున్నాం? మనది క్రైస్తవ దేశం!' అంటూ ట్వీట్ చేశాడు. ఆయన వ్యాఖ్యల్ని హిందూ అమె రికన్ ఫౌండేషన్ తీవ్రంగా స్పందించింది. అలాగే హిం దూ వ్యతిరేక ద్వేషంగా అభివర్ణించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని హెచ్ఎఎఫ్ డిమాండ్ చేసింది.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ పాలన అధికారులు



హబూబాబాద్, సెప్టెంబర్.23
ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారులు భాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను తన చాంబర్ లో కలిసి పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామపాలన అదికారులుగా విధులలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## జీఎస్టీ బొనాంజా షురూ

– అమల్లోకి పన్ను సంస్కరణలు.. 375కు పైగా వస్తువుల ధరల్లో తగ్గుదల
– కేంద్ర మంత్రులు నిర్మల, నడ్డా, వైష్ణవ్

న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపు దేశవ్యాప్తంగా సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఫలితంగా టూత్‌పేస్ట్ నుంచి కార్ల దాకా 375కు పైగా వస్తువుల ధరలు తగ్గాయి. గతంలో 5, 12, 18, 28 శాతంగా ఉన్న పన్ను రేట్లను 5, 18 శాతానికి పరిమితం చేయడంతో దాదాపు 99 శాతం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయి. నిత్యావసర వస్తువుల తయారీ సంస్థలు, కార్ల కంపెనీలు, ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ సంస్థలు, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించేశాయి. జీఎస్టీ రేట్ల తగ్గింపునకు ఈ నెల 3న ఆమోదం తెలిపిన జీఎస్టీ మండలి.. ఈ నెల 22 (సోమవారం) నుంచి తగ్గింపు అమల్లోకి వస్తుందని ప్రకటించిన సంగతి షాపింగ్ మాళ్ల బాట పట్టారు.

# చాయ్ మాస్టర్

# 80 లక్షలకు స్కెచ్ ....

### మిర్యాలగూడ చోరీ కేసులో నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

తొవ్వ ,మిర్యాలగూడ ,సెప్టెంబర్ 23:
మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో రూ. 80 లక్షల చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. మంగళవారం మిర్యా లగూడ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్ రాజుతో కలిసి వివరాలు






వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రం జూలూరు జిల్లాకు చెందిన మహమ్మద్ రహీం ఖాన్, ఇక్బాల్ ఖాన్, లాలు ఖాన్ లు ముఠాగా ఏర్పడి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. మహమ్మద్ రహీం ఖాన్ గత కొంతకాలంగా పలు ప్రాంతాలలో టీ స్టాల్ మాస్టర్ గా పని చేస్తున్నాడు. అందులో భాగంగా గతంలో వైష్ణవి హోటల్ ముందు టీ స్టాల్ మాస్టర్ గా పనిచేసి హోటల్ కు సంబంధించిన వివ రాలను తెలుసుకొని నగదు లావాదేవీల వివరాలను ఎప్పటి కప్పుడు ఆరా తీసినట్లు ఎస్పీ తెలిపారు. హోట ల్లో 80 లక్షల రూపాయలను దాచి ఉంచిన విషయం తెలుసుకున్న రహీం ఖాన్ తన స్నేహితులు ఇక్బాల్ ఖాన్, లాలూ ఖాన్ లతో కలిసి ఈనెల 6న తెల్లవారుజామున హోటల్ నుంచిరూ. 80 లక్షలు దొంగిలించారు. అనం తరం తిరిగి తమ స్వగ్రామాలకు వెళ్లి అవసరాల మేరకు కొంత డబ్బును ఖర్చు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మిగిలిన డబ్బును పంచుకునేం దుకు మహమ్మద్ ప్రస్తుతం నివాసం ఉంటున్న జగ్గయ్యపే టలో మిగిలిన సొమ్మును నుంచి 66.50 లక్షల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనంతో పాటు బైకును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో వన్టౌన్ సీఐ నాగభూ షణరావు, టూ టౌన్ సీఐ సోమ నరసయ్య, సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి, ఎస్సై విజయ్ కుమార్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

తొవ్వ మహబూబాబాద్, సెప్టెంబర్.23




మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం జిల్లా కేంద్రంలో గల లయన్స్ భవన్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ వీరన్న, సెక్రటరీ రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇంచార్జ్ మరియు జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, ఈ శిబిరంలో 300 మందికి పైగా వైద్య సేవలు పొందారని, వచ్చిన వాళ్ళకి వైద్య సేవలు అందించడంతో పాటుగా ప్రతిరోజు ఆచరించవలసిన కనీస యోగాసనాలు నేర్పించి పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు రవికుమార్, పూజిత, సూర్యం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ మరియు సిబ్బంది కిషన్, రమేష్, ఇందుమతి, సజయ్, వీరన్న, శైలజ, స్వరూప, సుకన్య మరియు యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.